ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

సంపటి : 4	సంచిక :28	హైదరాబాద్	శుక్రవారం	నవంబర్ 27 2026	పేజీలు : 4 వేల : 2/

Published From:Telangana & Andrapradesh,Hyderabad & Vijayawada.Editar:G.Srinivas,epaper.manaprajaprathinidhi,com.

దళారులతో పోతే కానీ రిజిస్ట్రేషన్లు కావు ....

రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో



- సరూర్ నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమ వసూళ్ల పరం పర ?
- దళారులతో పోతే గాని రిజిస్ట్రేషన్లు కాని పరిస్థితి ప్రజల్లో ఆగ్రహంలి
- రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమ వసూళ్లకు అడ్డాగా మారిందని ప్రజలు బహిరంగంగా ఆరోపణలు చేస్తున్నారు.
- సాధారణ రిజిస్ట్రేషన్ నుండి చిన్న చిన్న ధ్రువపత్రాల వరకూ 'చేతివాటం' లేకుండా పని జరగదని బాధితులు వాపోతున్నారు
- ఇష్టానుసారంగా అక్రమ రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని ఆరోపణ వెల్లువేత్తుతున్నాయి..
- అధికారులదళారుల కుమ్మక్కుతో దొడ్డి దారిన రిజిస్ట్రేషన్లు, పేరుమార్పిడి, పత్రాల్లో సవరణలు లాంటి సేవలు భారీ లంచాల కోసమే సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి..
- సాధారణ సేవలకు కూడా లంచం తప్పదా?



(తెలంగాణ స్టేట్ ప్రత్యేక కథనం రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:కార్యాలయానికి వచ్చే ప్రజల మాటల్లోమార్కెట్ విలువ ధ్రువపత్రం,ఎంకంబరెన్స్ సర్టిఫికేట్ ఇసి సిసి, మ్యారేజ్ సర్టిఫికెట్ పేరు మార్పు,పత్రాల్లో చిన్నతప్పిదాల సరిదిద్దింపులకి ఎంతో కొంత ముట్ట చెప్పాలి..



అన్నింటా 'చేతి'వాటమే..

ఏ పని అయినా కొంత మొత్తాన్ని తప్పక ముట్టజెప్పాల్సిందేనని స్థానికులు వాపోతున్నారు. దస్త్రాన్ని బట్టి రూ.10,000 పది వేల రూపాయలు నుంచి రూ.30,000 ముప్పయి వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని, కొంత క్లిష్టమైన రిజిస్ట్రేషన్లకు అయితే లక్షలు కూడా అడుగుతున్న పరిస్థితి నెలకొన్నట్టు బాధితులు చెబుతున్నారు.

దళారులకు అడ్డగా సరూర్ నగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వారిదే హవా..

ఆ కార్యాలయంలో దళారుల హవా అంతగా పెరిగిపోయి, వారి లేకుండా క్యూలైన్ కూడా కదలడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.దళారులే ఫైళ్లు తీసుకెళ్లి తెచ్చే పరిస్థితి ఉండడంతో, వారికి ఎవరూ అడ్డంకి చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది.ఇంత పెద్ద స్థాయిలో అక్రమాలు జరుగుతుంటే పై అధికారులు చూడరా? లేక వారి వాటా కూడా ఉందా?" అని ప్రశ్నిస్తున్నారు.రోజుకో కొత్త ఆరోపణ వినిపిస్తున్నా ఇప్పటివరకు విభాగం నుంచి ఎలాంటి కఠిన చర్యలు కనిపించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తుంది...ప్రజల డిమాండ్: తక్షణ విచారణ, అక్రమాలకు తెరదించాలి సరూర్ నగర్ ప్రజల కోరినది ఒక్కటే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న లంచాలు, దళారుల ఆధిపత్యంపై తక్షణ విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని. నిజమైన సేవ కోసం వచ్చే సాధారణ ప్రజలు ఇలాంటి దౌర్జన్యాలకు గురికావొద్దని వారు వేడుకుంటున్నారు.దళారుల అడ్డాగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయండ ప్రజల సమస్యలపై సంబంధిత శాఖ ఎప్పుడు స్పందించనుంది ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ దాడులు జరిగిన తీరుమారని ప్రభుత్వ అధికారులు ఇది ముగింపు కాదు ఆరంభం మాత్రమే ప్రజల పక్షాన అవినీతి ఆరోపణలపై ప్రశ్నిస్తూనే ఉంటాం వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో

